

మత్యాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## ఘనంగా దీపావళి వేడుకలు..

కురవి/ డోర్నకల్/ నర్సింహులపేట/ నెల్లికుదురు/ దంతాలపల్లి/ గూడూరు/ నవంబర్ 13: దీపావళి పండుగను జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉదయాన్నే మహిళలు ఇండ్లను అలంకరించుకొని కేదారి వత్రాలు నోముకున్నారు. మహాలక్ష్మీ దేవికి పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇంటి వద్ద పిండివంటలు చేసుకొని బంధు, మిత్రులతో కలిసి ఆరగించారు. సాయంత్రం ఇంటి ముంగిట్లో దీపాలు వెలిగించారు. ఇండ్లపైన విద్యుత్ కాంతులు విరజిమ్మేలా విద్యుత్ దీపాలు ఏర్పా టు చేశారు. కుటుంబ సమేతంగా క్రాకర్స్, చిచ్చుబుడ్లు, పటాకులు కాల్చి ఆనందంగా గడిపారు. చిన్నారులు, యువకులు సంతోషం వ్యక్తం చేశారు. కురవి వీరభద్రస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. పూజారి రెడ్యాల శ్రీను, రజిత దంపతులు ఆనవాయితీ ప్రకారం మంగళహారతితో వీరభద్రస్వామి ఆలయానికి చేరుకోగానే పూర్ణాభిషేకంతో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉత్సవమూర్తులను ప్రత్యేకశావాపై ఉంచి పురవీధుల గుండా భక్తుల హారతుల నడుమ ఊరేగించారు. జైన్‌లు దుకాణాలను కొబ్బరి, అరటి ఆకులు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నర్సింహులపేట మండలం ముంగిమడుగులోని ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పాల్గొని పూజలు చేశారు. గూడూరులోని చంద్రుగూడెంలో నరకాసుర వధను గణేశ్ యూత్ క్లబ్ సభ్యులు ఆదివారం నిర్వహించారు. ముత్యాలమ్మ గుడి వద్ద ఖాళీస్థలంలో 40 అడుగుల నరకాసుర కటౌట్‌ను తయారు చేసి, జానపద నృత్యాలు, డప్పుచప్పుళ్లతో పటాకులు కాల్చి ప్రతిమను కాల్చారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి



పెద్దనాగారంలో ప్రచారం చేస్తున్న నాయకులు

నర్సింహులపేట, నవంబర్ 13: నియోజవర్గ వ్యాప్తంగా గ్రామాలు, తండాల్లో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్‌కు ఓటు వేయాలని పార్టీ జిల్లా నాయకుడు టేకుల యాదగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దనాగారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్టంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ చెరువులు, కుంటలకు సాగునీరు తీసుకొచ్చారని, కేవలం తొమ్మిదిన్నర ఏళ్లలోనే సీఎం కేసీఆర్ అభివృద్ధిని చేసి చూపించారని చెప్పారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంజీవరెడ్డి, వీరస్వామి, విక్రమ్, మధు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులను ఏర్పాటు చేయాలి : కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : రాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి శశాంక సూచించారు. సోమవారం జిల్లా నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ఎన్నికల పరిశీలకులు వచ్చారు. ఎన్నికలకు సంబంధించిన వివరాల కోసం వారి నంబర్లను వెల్లండించారు. సాధారణ పరిశీలకుడిగా ఐరా సింఘల్ ఫోన్ నంబర్ 9491675563, పోలీస్ అబ్జర్వర్ ఆకాశ్ తోమర్ పోన్ నంబర్ 8712656902, వ్యయ పరిశీలకుడు బాబురాయల 9392175726 నంబర్‌ను జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకున్న ముందస్తు చర్యలు, చెక్ పోస్టులను భద్రతా పరంగా తీసుకున్న అంశాలపై చర్చించారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కేసీఆర్‌తోనే సాధ్యం

- డోర్నకల్ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేసే రెడ్యానాయక్ గెలుపు ఖాయం
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు

మరిపెడ, నవంబర్ 13 : అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలో మరిపెడకు చెందిన దళితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పాలకులు అణగారిన వర్గాల వారిని కేవలం ఓట్లుగానే చూశారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో కులవృత్తిదారులకు పునర్జీవం కలిగిందన్నారు. బీసీ, మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేదన్నారు. గొల్ల కురుమలు, మత్స్య, చేనేత, గీత, రజక, నాయీ బ్రాహ్మణ తదితర చేతివృత్తి దారుల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు యావత్తు దేశానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, పానుగోతు వెంకన్న, ఎడెల్లి పరశురాములు, సైదులు, వీరాబాబు, సయ్యాద్ లతీఫ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు

# రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- స్థానికేతరులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర

మరిపెడ, నవంబర్ 13 : ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధే లక్ష్యంగా పని చేసే డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సినవసరం ఉందని జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు, యువనేత డీఎస్ రవిచంద్ర సూచించారు. సోమవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు రవిచంద్రను కలిశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. నలభై ఏండ్ల సుదీర్ఘరాజకీయ చరిత్రలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సర్పంచ్, సమితి అధ్యక్షుడు మొదలు క్యాబినెట్ మంత్రిగా పని చేసిన సమయంలోనూ చిన్నగూడూరు మండలం మచ్చతండాలోనే సాధారణ జీవనం గడిపారన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో గిరిజన తండాలో నివాసం ఉంటే ఏకైక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ, డోర్నకల్ పురపాలిక కేంద్రాలుగా ఏర్పాటు చేసి, రూ.300కోట్లతో సుస్థిరమైన ప్రగతి పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. మరిపెడ పట్టణ కేంద్రం నగరాల సరసన చేరనుందన్నారు. స్థానికేతరులకు నియోజకవర్గంలో అవకాశం కల్పించి నియోజకవర్గ ప్రగతిని అడ్డుకోవద్దన్నారు. విపక్ష కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయరంగానికి 3 గంటల విద్యుత్ చాలంటూ.. ఓటుకు నోటు దొంగ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనతో రైతాంగంపై కాంగ్రెస్ వైఖరి స్పష్టమైందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. కారు గుర్తుకు ఓటువేసి బంగారు తెలంగాణ సాధనలో ప్రజలు భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న డీఎస్ రవిచంద్ర

# అభివృద్ధికి పట్టం కడుదాం..

- మానుకోటలో మళ్లీ గులాబీ జెండా ఎగురవేద్దాం
- మునిగలవీడులో సర్పంచ్ నవీన్‌రావు ఇంటింటా ప్రచారం

నెల్లికుదురు, నవంబర్ 13: 'ఆలోచిద్దాం, అభివృద్ధి చేసినోళ్లకు మళ్లీ పట్టం కడుదాం.. మానుకోటలో మళ్లీ గులాబీ జెండాను ఎగురవేద్దాం' అని సర్పంచ్ నల్లాని నవీన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని మునిగలవీడులో సర్పంచ్, గ్రామశాఖ అధ్యక్షుడు భూక్యా సూర్యప్రకాశ్‌తో పాటు నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మానుకోట అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ పాలకులు చేయని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిందన్నారు. అభివృద్ధి మీ కళ్ల ఎదుట కనబడుతున్నదని, కాంగ్రెస్, బీజేపీలు చెప్పే కళ్లబొల్లి మాటలు నమ్మి మోసపోకుండా ఆలోచించి అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి అభివృద్ధికి బాసటగా నిలవాలని కోరారు. 64 ఏళ్లలో బాగుపడని పల్లెలు, గిరిజన తండాలను తొమ్మిదిన్నరేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు భూక్యా సూర్యప్రకాశ్, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ దేశబోయిన శ్రీశైలం, ఉపసర్పంచ్ ఇస్సంపల్లి మంగయ్య, సొసైటీ డైరెక్టర్ దేవేందర్, వార్డు సభ్యులు బైస రమేశ్, సీనియర్ నాయకులు బొల్లపల్లి కోటిలింగం, బైస ఎల్లయ్య, మురుగుండ్ల ఎల్లయ్య, కొమ్మనబోయిన వెంకన్న, ముకేశ్, వినోద్, ఏకాంబ్రం, వెంకటయ్య, బుచ్చయ్య, శ్రీను పాల్గొన్నారు.



నెల్లికుదురు : వృద్ధురాలికి మ్యానిఫెస్టోను వివరించి ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ నవీన్‌రావు, నాయకులు



చిన్నగూడూరు: పగిడిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

### చిన్నగూడూరులో విస్తృత ప్రచారం..

చిన్నగూడూరు : మండల కేంద్రంతో పాటు పగిడిపల్లి, బాబోజీ తండాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శారద, మాజీ ఎంపీపీ గుడిపూడి మంజుల, రెడ్యా(కోడలు)కుటుంబ సభ్యులు నిత్యా రవిచంద్ర మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణ శుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీరు అందదించి డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మరోసారి గెలిపించుకుందామన్నారు. ప్రచారంలో దా రాసింగ్, చెన్నయ్య, సర్పంచ్ శిరీషా, నాయకులు బాలమల్లు, వెంకన్న, మురళి, సిందూజ, రవి, మల్లేశ్ పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి ఎద్దు అయిలయ్య, తండ్రి: దూడయ్య, నివాసం: గ్రామము: మహబూబాబాద్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 12009/2023, తేది: 21-09-2023, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

**షెడ్యూలు ఆస్థి:** మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్ముడూర్ గ్రామ పరిధిలోని సర్వే నెం. 12/A మింజుంలే ఖాళీ స్థల విస్త్రీర్ణం: 363.33 చ.గ.లు సమము 303.79 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్, పడమర: వల్లపు సోమక్క గృహము, ఉత్తరం: దొడ్డ లక్ష్మి గృహము, దక్షిణం: మున్సిపల్ రోడ్.

తేది: 13-11-2023,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, పెనుగొండ గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి పంజాల అరవింద్, తండ్రి: జనార్ధన్, నివాసం: గ్రామము: పెనుగొండ, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 10542/2023, తేది: 18-08-2023, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

**షెడ్యూలు ఆస్థి:** మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్ముడూర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెం. 26 మింజుంలే ఖాళీ స్థల విస్త్రీర్ణం: 162.00 చ.గ.లు సమము 135.45 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 24 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, పడమర: ఇతరుల స్థలము, ఉత్తరం: బానోతు శ్రావణి స్థలము, దక్షిణం: బాదావతు సరిత స్థలము.

తేది: 13-11-2023,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **పానుగోతు రామోజి, వయస్సు** : 33సం||లు, తండ్రి: లింగ్యా **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : మరిపెడ గ్రా|| మరియు మండలం, వరంగల్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

గ్రామపంచాయితీ మరిపెడ, మండలం, మండల పరిషత్ మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్ జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ పరిధిలోని గల మరిపెడ గ్రామంలోని ఖుష్కి సర్వే నెం. 496/ఇ మింజుమలే నివేశన సముదాయంలో గల ఖాళీ స్థల విస్తీర్ణము 205 చ||గ|| సమము 171.40 చ||మీ|| **డాక్యుమెంట్ నెంబర్ : 3724/2010,** లు ఇందులో ఏలాంటి కట్టడములు నిర్మాణములు లేవు. ఏ వార్డుకు బ్లాకునకు సంబంధించని స్థిరాస్థి కి హద్దులు : **తూర్పు** : పానుగోతు విజయ్ గారి స్థలము, **పడమర** : అమ్మినవారి మిగతా స్థలం, **ఉత్తరం** : పానుగోతు భీమా గారి భూమి, **దక్షిణము** : 28 ఫీట్ల ప్రపోజుడ్ రోడ్డు.

**జి.హరేందర్ రెడ్డి**

అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542